### సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ పరీక్ష 2025కు

# కోచింగ్ తరగతులు

వికారాబాద్, షాబాద్, జూన్ 27 : సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష 2025కు కోచింగ్ తరగతులు జులై 18 నుంచి ఏప్రిల్ 2025 వరకు టీజీబీసీఈఎస్‌డీటీసీ (టీజీబీసీ స్టడీ సర్కిల్) హైదరాబాద్‌లోని సైదాబాద్, లక్ష్మీనగర్ కాలనీలో ప్రారంభమవుతాయని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 150 మందికి కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికిగాను జులై 7న నిర్వహించే ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. మరో 50 మంది అభ్యర్థులను ఇంతకుముందు యూపీఎస్సీవారు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారిని తీసుకొనబడుతుందని కలెక్టర్ తెలిపారు.

సంబంధిత పత్రాలతో జులై 3న నేరుగా టీజీబీసీఈఎస్‌డీటీసీ (టీజీబీసీ స్టడీ సర్కిల్) హైదరాబాద్‌లో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5వేలు, రూ.5వేలు బుక్ ఫండ్ నిమిత్తం ఒక్కసారి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించారని తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థుల నుంచి 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం జులై 3 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు www.tgbcstudycircle.cgg.gov.inద్వారా అప్‌లోడ్ చేయాలని, మరిన్ని వివరాలకు 040-24071178ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఇక రంగారెడ్డి జిల్లాకు సంబంధించి రంగారెడ్డిజిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వివరాలను తెలియజేశారు.

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీలత

## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### రంగారెడ్డి డీఆర్‌డీవో పీడీ శ్రీలత

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 27 : మహిళలు స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధిచెందాలని రంగారెడ్డి డీఆర్‌డీవో పీడీ శ్రీలత అన్నారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పని పూర్తిచేసుకున్నవారి కుటుంబాల్లోని మహిళలకు గురువారం ఇబ్రహీంపట్నంలో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పదిరోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టిఫీషియల్ జువెలరీ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణ అనంతరం వీరికి కోర్సు డ్రువీకరణ పత్రంతో పాటు ఆర్థిక సహాయం, జీవనోపాధులను మెరుగుపరుచుటకు కృషిచేయనున్నట్లు తెలిపారు. మహిళలు కూలీ పనులపై ఆధారపడకుండా వారి కాళ్లపై వారు నిలబడటంతో ఇతరులకు కూడా పని కల్పించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ రమేశ్, అడిషనల్ డీఆర్‌డీవో సుభాషిణి, ఏపీడీ సక్రియానాయక్, ఎంపీడీవో వెంకటమ్మ, ట్రైనర్స్ రాజేశ్‌చవాన్, శ్రీదేవి, మురళి, సుజాత, జైప్రకాశ్, ఏపీవో తిరుపతాచారి ఉన్నారు.

## అద్దె భవనాల కోసం దరఖాస్తుల స్వీకరణ

షాబాద్, జూన్ 27: రంగారెడ్డిజిల్లాలో 2024-25 సంవత్సరానికిగాను ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల నిర్వహణ కోసం అద్దె భవనాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం జిల్లాలోని మొయినాబాద్, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, శంషాబాద్, నాదర్‌గుల్ ప్రాంతాల్లో అద్దె భవనాల కోసం ఆసక్తిగల మజమానుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించబడుతున్నట్లు చెప్పారు. ఆసక్తిగల భవన యజమానులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఉప సంచాలకులవారి కార్యాలయం, రంగారెడ్డిజిల్లా కలెక్టర్ కార్యాలయం, కొంగరకలాన్‌లో 8886423937ను సంప్రదించాలని సూచించారు.

## హామీలను వెంటనే పరిష్కరించాలి

### వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య

ఇబ్రహీంపట్నం, జూన్ 27 : అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6వేలు, వితంతువులకు 4వేల పింఛన్ పెంచుతామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ ఎన్నికల హామీలను నెరవేర్చకపోవటం విడ్డూరంగా ఉందని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని డాక్ బంగ్లాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెంచుతామన్న పింఛన్ పెంచకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు గుర్తింపు, గౌరవం వచ్చిందంటే కేవలం మంద కృష్ణమాదిగ వల్లనే అని గుర్తుచేశారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరిగే పోరాటంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. జులై 5న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట వేల మంది పింఛన్‌దారులతో మహా ధర్నా చేపడుతామన్నారు. అప్పటికీ ప్రకటన చేయకపోతే జులై 6 నుంచి 16 వరకు మండల కేంద్రాల్లో ధర్నాలు చేస్తామని తెలిపారు. అయినా స్పందించకపోతే హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విషయమై త్వరలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలువనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు చిట్టి రాజు, నాయకులు శ్రీనివాస్, జంగయ్య, యాదయ్య, సలీం, సతీష్, సంజీవ ఉన్నారు.

## జులై 8 నుంచి గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్‌లు

షాబాద్, జూన్ 27: టీజీపీఎస్‌సీ గ్రూప్-2 రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాష్ట్రంలో పనిచేస్తున్న మొత్తం 12 టీజీబీసీ స్టడీ సర్కిళ్ల కేంద్రాల్లో టీజీపీఎస్‌సీ గ్రూప్-2 గ్రాండ్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ టీజీబీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి గ్రాండ్ టెస్ట్ జులై 8 నుంచి 9 వరకు., రెండో గ్రాండ్ టెస్ట్ జులై 15 నుంచి 16 వరకు., మూడో గ్రాండ్ టెస్ట్ జులై 22 నుంచి 23 వరకు., నాలుగో గ్రాండ్ టెస్ట్ జులై 30 నుంచి 31 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోజుకు రెండు పేపర్ల చొప్పున నాలుగు పేపర్లకు టెస్ట్ ఉంటుందన్నారు. గ్రాండ్ టెస్ట్‌లకు హాజరు కావాలనుకునే ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా జులై 5 వరకు <<www.tgbcstudycircle.cgg.gov.in>>లో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178ను సంప్రదించాలని ఆయన సూచించారు.

అప్పాయిపల్లి సర్వే నం.19 భూమి రైతులతో ప్రజా సంఘాల నాయకులు

## చావుకైనా సిద్ధం.. భూములను మాత్రం వదులుకోం..

కొడంగల్, జూన్ 27 : మండలంలోని అప్పాయిపల్లి గ్రామ సర్వే నం.19 రైతులు మా భూములను వదులుకునే ప్రసక్తి లేదని, చావుకైనా సిద్ధమని పేర్కొంటున్నారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, అంబేద్కర్ సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు రైతులకు మద్దతుగా సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొడంగల్‌లో మెడికల్, వెటర్నరీ కళాశాల కోసం బీడు భూములను ఎంచుకోవాలి.. కానీ రైతుల జీవనాధారంగా ఉన్న సాగు భూములను లాక్కోవడం అన్యాయంగా పేర్కొన్నారు. చాలాకాలంగా ఈ భూమినే నమ్ముకొని రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, భూమి లేకుండా చేస్తే రైతులు ఏవిధంగా బతకాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. వ్యవసాయంపైనే ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితిని కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బలవంతంగా భూములను గుంజుకోవాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని, దళిత, బహుజనుల వైపు నిలబడి ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని పేర్కొన్నారు. రైతులను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురిచేసి మభ్యపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఎటువంటి హాని జరిగినా అధికారులదే పూర్తి బాధ్యతని హెచ్చరించారు. రైతులు ఫకీరప్ప, నరసమ్మ మాట్లాడుతూ.. సాగు భూమిని వదులుకొని బతకలేమని, బలవంతంగా గుంజుకోవాలని చూస్తే సహించేదిలేదని.. చావుకైనా సిద్ధమమని ఖరాఖండిగా పేర్కొన్నారు. కొందరు రైతుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, భూమి వద్దనుకునేవారు స్వచ్ఛందంగా వదులుకోవాలని.. కానీ మిగతా రైతులను ప్రలోభాలకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్‌టౌన్, జూన్ 27 : షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ కమల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో తెలుగు-1, కంప్యూటర్ సైన్స్-1, సెరికల్చర్-1 బోధించేందుకుగాను సంబంధిత సబ్జక్టుల్లో కనీసం 55 శాతం మార్కులతో, ఎస్సీ ఎస్టీలు 50 శాతం మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ తదితర అర్హతలున్న అభ్యర్థులకు, బోధనానుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జులై 1న సాయంత్రం 5 గంటల వరకు ఎంపిక, బోధనా మెళకువలపై ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులు పదో తరగతి నుంచి ఉన్నత విద్యా అర్హతలు, సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని ఆమె సూచించారు.

## అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీత

గోదాంలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలిస్తున్న డీఏవో గీత

ఆమనగల్లు, జూన్ 27 : విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీత డీలర్లను హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, మన గ్రోమార్ సెంటర్, లక్ష్మీ వేంకటేశ్వర అగ్రీ షాప్, శ్రీవేంకటేశ్వర ట్రేడర్స్‌లను మండల వ్యవసాయ అధికారి అరుణకుమారితో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు వానకాలం పంటకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేవా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏవో విత్తనాలు, ఎరువుల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, ఈ పాస్ ద్వారానే ఎరువుల అమ్మకం చేపట్టాలని, రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని షాప్ నిర్వహకులకు సూచించారు. అనంతరం జంగారెడ్డి గ్రామంలో పత్తి పంట వేసిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి మహిళా రైతులతో మాట్లాడారు. అధీకృత డీలర్ల వద్దే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేసి అధిక దిగుబడులు పొందాలని ఆమె సూచించారు.



కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే యాదయ్య

# ప్రొటోకాల్ పై రచ్చ

- స్థానిక ఎమ్మెల్యేకు గౌరవం ఇవ్వరా.. ఇది పార్టీ ప్రోగ్రామ్ కాదు..
- తులం బంగారం ఏదని ఎమ్మెల్యే యాదయ్య నిలదీత..
- చెక్కుల పంపిణీలో రాజకీయం తగదని మండిపాటు..
- మాజీ ముఖ్యమంత్రి అమలుజేసిన పథకాన్ని కొనసాగిస్తున్నామన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

నవాబుపేట, జూన్ 27 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య కొట్లాట తారాస్థాయికి చేరుకుంది. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంచేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చెక్కులను పంచే కార్యక్రమం మొదలుపెట్టగానే ప్రొటోకాల్ పాటించకుండా అగౌరవపర్చడం సరైన పద్ధతి కాదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఇది పార్టీ ప్రోగ్రామ్ కాదు.. చెక్కులను పంచే కార్యక్రమంలో రాజకీయం చేయడం ఎంతవరకు సబబని యాదయ్య మండిపడ్డారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం, లక్ష రూపాయలు ఇస్తామని ప్రజలను మోసం చేయడం తగునా అని స్పీకర్ ఎదుటే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యే నిలదీశారు.

పోలీసులు కలుగజేసుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. స్పీకర్ కూడా యాదయ్యకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సర్దిచెప్పి కార్యక్రమం ప్రశాంతంగా జరిపించేలా చూడాలని పోలీసులు, అధికారులను కోరారు. అనంతరం స్పీకర్, ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. స్పీకర్ మొదటిసారిగా తమ నియోజకవర్గంలోని మండలానికి రావడంతోనే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో చింతిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజల అవసరాల నిమిత్తం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులనే పంచుతున్నామని.. వాటి పేర్లు కూడా మార్వలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్‌రెడ్డి మరికొన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని స్పీకర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్, ఆర్డీవో వాసుచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# రుణ లక్ష్యం రూ.49,815.36 కోట్లు

రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సమీక్షిస్తున్న కలెక్టర్ శశాంక

### జిల్లా 2024-25 వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, జూన్ 27 (నమస్తే తెలంగాణ): 2024-2025 సంవత్సరానికి రూ.49,815.36 కోట్ల రూపాయల రుణ లక్ష్యాన్ని నిర్దేశించినట్లు రంగారెడ్డి కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకర్లు నిర్దేశించిన రుణాల లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో బ్యాంకులు తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లా క్రెడిట్ ప్లాన్‌ను రూ.49,815.36 కోట్లతో రూపొందించడం జరిగిందని, గత సంవత్సరం కంటే రూ.25648.36 కోట్ల పెరుగుదలతో 28.17% వృద్ధిని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.6,166.81 కోట్లు, ప్రాధాన్యతా రంగం నుంచి రూ.15,086.07 కోట్ల మేజర్ కాంపోనెంట్ ఎంఎస్ఎమ్ఈకి కేటాయించబడిందన్నారు. మారుమూల ప్రాంతాలు, బ్యాంకులు లేని గ్రామాల్లో తగిన సంఖ్యలో బీసీ పాయింట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి అకౌంట్‌కు ఆధార్, పాన్ కార్డ్ అనుసంధానం చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ బ్యాంకులు ఏపీవై, ఎస్ఎస్‌వై ఖాతాలను తెరవాలన్నారు. జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా అధికారులంతా సమష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. జిల్లాలో ఆర్థిక సహాయ పథకాలను గ్రౌండింగ్ చేసి లక్ష్యాలను సాధించినందుకు బ్యాంకర్లు, సెక్టోరల్ హెడ్‌లు, డీఆర్‌డీఏ, డీఐసీ, సెర్ప్, మెప్మా అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కుసుమ, ఆర్‌బీఐ అధికారి, నాబార్డు ఏజీఎం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆహ్లాద వాతావరణంలో విద్యా బోధన చేయాలి

### వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ శశాంక

వికారాబాద్, జూన్ 27 : ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యా బోధన చేయాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డిపేట, యూపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యెన్నెపల్లి, అంగన్‌వాడీ కేంద్రం-1, వికారాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలలను సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాలు బాగుండి, సరైన విద్యా బోధన ఉంటేనే పిల్లలు బాగా చదువుకోగలుగుతారన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలల నుంచే పిల్లలకు ఇంగ్లిష్‌లో రాయడం, చదవడం నేర్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలతో ఇంగ్లిష్ రైమ్స్, ఏబీసీడీలు చదివించారు. పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. అన్ని స్కూళ్లలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించారు. ఇప్పటివరకు బడ్జెట్ ఎంత వచ్చింది, ఏమేమి పనులు చేశారో అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్స్, మైనర్, మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులు ఎన్నో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులు, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్, కిచెన్ షెడ్, ఫ్యాన్స్, లైట్స్ తదితరాలు, మిషన్ భగీరథ వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. ప్రతి స్కూల్ బిల్డింగ్ పైభాగంలో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని, ఉన్న నిధుల్లోనే ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మండల విద్యాధికారి బాబూసింగ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, యూనుస్, శ్రీశైలం, సంబంధిత అధికారులు ఉన్నారు.

## జియో థర్మల్ శక్తి వనరులు కీలకమే..

- అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్
- ఎన్‌జీఆర్ఐ 'వన్ వీక్ వన్ థీమ్'లో పలువురు జియో థర్మల్ నిపుణుల అభిప్రాయం

సిటీబ్యూరో, జూన్ 27(నమస్తే తెలంగాణ): సంప్రదాయ శిలజ ఇంధన వనరుల కంటే ప్రత్యామ్నాయ, పునరుత్పాదక ఇంధన వనరుల అన్వేషణ దేశానికి అత్యంత కీలకమని పలువురు భూభౌగోళిక అధ్యయన నిపుణులు అభిప్రాయపడ్డారు. వన్ వీక్-వన్ థీమ్ కార్యక్రమంలో భాగంగా ఎన్జీఆర్ఐ గురువారం నిర్వహించిన టెక్నికల్ చర్చాగోష్ఠిలో పలువురు నిపుణులు పాల్గొన్నారు. జియోథర్మల్ శక్తి వనరుల ఆవశ్యకతను వివరించారు. చత్తీస్‌గఢ్ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఎనర్జీతో కలిసి నిర్వహించారు. ఎనర్జీ అండ్ ఎనర్జీ డివైజెస్ థీమ్‌పై జరిగిన ఇంటరాక్షన్ సెషన్‌లో పండిత్ రవిశంకర్ శుక్లా యూనివర్సిటీ ప్రొ.సచ్చిదానంద్ శుక్లా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాజేశ్ సింగ్ రాణా క్రెడా, ఎన్ఐటీ డైరెక్టర్ రమణ రావు, పలువురు నిపుణులు పాల్గొన్నారు. జియో థర్మల్ నిక్షేపాలను వెలికితీత, అభివృద్ధిపై పలువురు వ్యాఖ్యానించారు. ప్రధానంగా తట్టాపాణి రీజియన్ జియో థర్మల్ నిక్షేపాలపై చర్చాగోష్ఠిలో నిపుణులు మాట్లాడారు. ఇక ఎన్జీఆర్ఐలో జియో థర్మల్ పరిశోధనలకు అవసరమైన ఆధునాతన సాంకేతిక, లాబొరేటరీ ఉపకరణాలు, జరుగుతున్న అధ్యయనాలను ఎన్జీఆర్ఐ వర్గాలు వివరించాయి. జియో థర్మల్ అన్వేషణ వైపు అడుగులు వేస్తున్న భారత్‌కు ఇదొక దిశానిర్దేశం చేసేలా నిపుణులు ప్రసంగించినట్లుగా ఎన్జీఆర్ఐ వర్గాలు పేర్కొన్నాయి.

## జేఎన్టీయూ కాలేజీ క్యాంటీన్‌లో అపరిశుభ్రత

### ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో వెల్లడి.. నిర్వాహకుడిపై చర్యలు

సిటీబ్యూరో, జూన్ 27 (నమస్తే తెలంగాణ): కూకట్‌పల్లి జేఎన్టీయూ క్యాంపస్‌లోని కాలేజీ క్యాంటీన్‌లో అడుగడుగునా అపరిశుభ్రమైన వాతావరణంలో వంటగది ఉన్నట్లు ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు తేల్చారు. శ్రీసాయి క్యాటరీస్ ఆధ్వర్యంలో క్యాంటీన్ నిర్వహణ కొనసాగుతుండగా, వంటగది అనార్యోగానికి కేంద్రంగా ఉన్నదని గుర్తించారు. వంటగది సిబ్బంది ఏ ఒక్కరూ తలపాగా, గ్లౌజులు ధరించలేదు. కూరగాయలు పాడైనట్లుగా, వంటగది ఆవరణలో ఆహార వ్యర్థాలు చెల్లాచెదురుగా పడినట్లు గుర్తించారు. తలుపులు సరిగా లేవని, గడువు ముగిసిన 3.5 కిలోల బియ్యం పిండిని సీజ్ చేసి.. సంబంధిత శ్రీసాయి క్యాటరీస్‌పై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లా విద్యాధికారి రేణుకాదేవికి వినతిపత్రమిస్తున్న ముజాహిద్‌పూర్ సందనిగడ్డ కాలనీవాసులు

# మా సార్.. మాకే కావాలి..

- ఉపాధ్యాయుడు సంతోష్‌కుమార్‌ను బదిలీ చేయొద్దు
- డీఈవో, ఎంఈవోలను కలిసి వినతిపత్రమిచ్చిన ముజాహిద్‌పూర్ గ్రామస్తులు

కులకచర్ల, జూన్ 27 : ఎనిమిదేండ్లు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు బదిలీ తప్పనిసరి. మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ సందనిగడ్డ పాఠశాలకు చెందిన మడపటి సంతోష్‌కుమార్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలలో 8 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరిగి బడీడు పిల్లలను ప్రభుత్వ బడికి తీసుకురావడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు నాణ్యమైన విద్యను అందిస్తానని భరోసా ఇచ్చేవారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారు.

ఈ నేపథ్యంలో సంతోష్‌కుమార్‌ను బదిలీ చేయగా.. పాఠశాల విద్యార్థులతోపాటు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు తమకు ఆ ఉపాధ్యాయుడే ఉండాలని గురువారం కులకచర్ల ఎంఈవోకు హబీబ్ అహ్మద్‌కు, జిల్లా విద్యాధికారి రేణుకాదేవికి వినతిపత్రం సమర్పించారు. దీంతోపాటు కలెక్టర్‌కు కూడా వినతిపత్రం ఇవ్వనున్నారు.

## మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సివిల్ సీనియర్ జడ్జి శ్రీదేవి

యాచారం, జూన్ 27 : మానవ అక్రమ రవాణాకు (కిడ్నాప్) ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని జిల్లా న్యా